కథ.

# పెద్ద చేప

సోమరాజు సుశీల

**మరీ మరీ చెప్తున్నారు కదా! ఈవేళైనా పేపర్లన్నీ క్షుణ్ణంగా చదివి కాస్త లోకజ్ఞానం ఒంటపట్టించుకుందామనే సదుద్దేశంతో మంచం మీద పేపర్లన్నీ పరుచుకుని ముందు సినిమా రంగం వార్తలు చదవడం మొదలుపెట్టా! ఏ మంచి పనికైనా ఆటంకాలు తప్పవని వూరకే అన్నారా? బెల్లు మోగింది. నా అదృష్టం కొద్దీ ఈయన 'ఆదివారం నిద్ర' పోకుండా లాన్లో కలుపు మొక్కలు పీకుతున్నారు. ఇక సాయంత్రం వరకు మన జోలికి రారు. లేకపోతే ఈ పాటికి 'ఎవరా బెల్లు కొట్టిందని' నన్ను చంపుండేవారు.**

తన దృష్టిలో నేను ఆల్ పవర్‌ఫుల్! ఎంత గౌరవమో నేనంటే. విమానం చప్పుడు వినిపించినా, దొడ్లో కొబ్బరి మట్ట పడ్డా, వీధిలో కుక్కలు పోట్లాడుకున్నా, గంగిరెద్దుల వాళ్ళు కర్ణ కఠోరంగా సన్నాయి వాయించినా, అయ్యప్ప సాములు మైకులాపకపోయినా, అన్నింటికీ నేనే కారణమయినట్టుగా నాకేసి చురచురా చూస్తూ అదేమిటో కనుక్కుని సరి చేయంటారు.

"ఎవర్రా అక్కడ? కొంచెం వాకిట్లో చూడండి. ఎవరో వచ్చినట్టున్నారు".

రెండు నిమిషాలాగి మళ్ళీ బెల్లు వినబడింది. మన ఇంట్లో పేరుపెట్టి పిలిచి, బొట్టుపెట్టి పని చెప్తేనే దిక్కుండదు. ఇంక 'ఎవర్రా అక్కడ?' అంటే ఎవరు కదుల్తారు? ఇంక నా లోకజ్ఞాన సమీకరణ కార్యక్రమాన్ని పక్కన పెట్టి పడుతూ, లేస్తూ వెళ్ళా తలుపు తీద్దామని.

ఇంతలోకే మా అత్త గారు తలుపు తీసినట్టున్నారు. అవతలాయన అడుగుతున్నారు–

"ఇది సుశీల గారిల్లేనాండీ!"

"రా! రా!హరీ! మరీ అలా అడక్కు. మా ఆయన వింటే నొచ్చుకుంటారు. లోపలికి రా. అప్పుడొస్తానన్న వాడివి ఇప్పుడా రావటం?"

"హమ్మయ్య! గుర్తున్నానన్న మాట?"

"గుర్తు పట్టలేనంత హోదా లేదు. వయస్సూ రాలేదులే! కాకపోతే కాస్త మందం. నీకు తెలుసుగా. తెల్లవార్లూ చచ్చీచెడీ ఒక చాప్టరంతా కంఠతా పెట్టి ఒక్క కునుకు తీసి లేచేసరికి తెల్ల కాయితమంత స్వచ్ఛంగా అయిపోయేది నా బుర్ర. ఏదో అదృష్టం బాగుండి నెట్టుకొచ్చిన బాపతు నాది. ఉండు. ఈయన్ని పిలుస్తా! ఏవండోయి స్వామీ ఒక్కసారి లోపలికి రండి!"

"ఇంకా ఏమిటి సంగతులు? రమా, పిల్లలూ ఎలా వున్నారు? ఇద్దరికీ పెళ్ళిళ్ళయిపోయాయన్నావుగా?"

"ఆ! పెద్దల్లుడూ నేనూ కలిసే పని చేస్తున్నాం. చిన్నదీ, అల్లుడూ డాక్టర్లు. దుబాయిలో వుంటున్నారు. రమ తాణాలోనే హెడ్‌మిస్ట్రెస్‌గా పని చేస్తోంది. ఈ ఏడాది రిటైరై పోతానని అంటోంది".

హరి అని మేమంతా పిలిచే ఇతని పూర్తి పేరు హరి నారాయణ. మేం రాజమండ్రిలో పి.యు.సి. చదివే రోజుల్లో పక్కింట్లో కాలేజీ లెక్కల లెక్చరరు రామనాథం గారని ఉండేవారు. ఆయన పెద్దబ్బాయి. మేమంతా ఒకటే సెక్షను. మాస్టారు రోజూ ఉదయం నాలుగు నుంచి ఎనిమిదింటి వరకు ట్యూషన్లు చెప్తూ వుండేవారు. మళ్ళీ సాయంత్రమూ అంతే. ఆయన ట్యూషన్లయిపోయాక హరీవాళ్ళు నలుగురబ్బాయిలు అర్ధరాత్రి వరకు చదువుకునే వారు. వాళ్ళకి చదువు తప్ప మరో ప్రపంచం లేదు. కానీ మా ఇంట్లో మాకు చదవటం ఒక కాలక్షేపం. ఏ పరీక్షకి ఏ లంగా ఓణీ వేసుకెళ్ళాలీ అని ఆలోచించినంత శ్రద్ధగా పాఠాలు గురించి ఆలోచించేవాళ్ళం కాదు. అప్పట్లో ఆడపిల్లలం మహా ధైర్యంగా వుండేవాళ్ళం. పాసయ్యామా! కాలేజీలో చేరి డిగ్రీ చదువుకోవచ్చు. లేకపోతే అమ్మావాళ్ళు మంచి పిల్లాడ్ని చూసి ఎలాగూ పెళ్ళి చేసేస్తారు! చదివే తీరాలి. ఉద్యోగాలు చేయాలి అనే ఆశయాలేవీ మాకుండేవి కాదు. ఆ విషయంలో ఇప్పటి ఆడపిల్లల్ని చూస్తే నాకు మహా జాలి వేస్తుంది. పాపం వీళ్ళు కష్టపడి చదువుకోవాలి. ఉద్యోగాలు చేయాలి. సంసారాలు చేయాలి. చుట్టాలని ఆదరించాలి. ఎన్ని బాధ్యతలో! వీటికి తోడు అన్నిటికన్నా కష్టమయింది – అమెరికా వాళ్ళ లాగా ఎప్పుడూ అందంగా కనిపించాలి. ఎందుకంటే మరి వాళ్ళ సమస్యలు మనకీ వస్తున్నాయిగా. సిరబ్బకపోయినా చిదుమబ్బుతుందని వూరికే అనరు గదా! మాకీ గోలలేవీ వుండేవి కాదు. పైగా ఇంజనీరింగ్‌లో చేరకపోతే మీరు మాకు పుట్టలేదనుకుంటామనే అమ్మా నాన్నలుండే వాళ్ళు కాదు. పి.యు.సి. అయిపోయాక నేను డిగ్రీలో చేరా. హరికి మద్రాసు ఐ.ఐ.టి.లో సీటొచ్చింది. ఆ తర్వాత మా నాన్న గారికి ట్రాన్స్‌ఫరై విజయవాడ వెళ్ళిపోయాం. పదేళ్ళ క్రితం మాస్టారు పోయారని తెలిసి పిన్ని గారిని పలకరించడానికి వెడితే అప్పుడు కలిశాడు. తను జెంషెడ్‌పూర్‌లో పెద్ద ఇంజనీరుగా వున్నానని, ఇంట్లో వాళ్ళంతా తగని మర్యాదలు చేస్తున్నారు – అంటూ నాతో ఓ పావు గంట మాట్లాడాడు. కానీ పెద్దగా కామన్ ఇంటరెస్టులు లేని చోట సంభాషణ జరగటం కష్టం కదా! ఆ వేళ కుశల ప్రశ్నలయ్యాక మళ్ళీ నిరుడు బొంబాయి కాన్ఫరెన్సులోనే కలవడం. రాజమండ్రిలో చూసినపుడు దొర జామపండు లా వున్నవాడు, ఇప్పుడు మిగల ముగ్గినట్టయి పోయాడు. అలా అయిపోయావేవిటంటే చెప్పకొచ్చాడు.

జెంషెడ్ పూర్ ఉద్యోగం రిటైర్మెంటు తీసుకుని నాలుగేళ్ళ క్రితం తానా లోని ఒక పెద్ద కంపెనీకి యాన్సిలరీగా యూనిట్ పెట్టాననీ, రాజమండ్రి ఇల్లు అమ్మేసి బ్యాంకు లోనుకి మార్జిన కట్టి సుమారు ఏభై లక్షలు పెట్టుబడి పెట్టాననీ, వాళ్ళ అల్లుడు మార్కెటింగూ, తను ప్రొడక్షనూ చూసుకుంటున్నామనీ, టేబుల్ అవతల నుంచి ఇవతలకి మారేటప్పటికి కొంచెం కొత్త చేయటం వల్ల అలా వున్నాననీను.

నడెన్‌గా అడిగాడు. "అవును సుశీలా! మీ ఫ్యాక్టరీలో ఫోన్లు ఎవరు తీస్తారు?"

"రాజని ఒకడున్నాడులే! ఎందుకు?"

"ఏం లేదు. నిన్న ఫోన్ చేశా. ఈ వేళ వస్తానని చెప్దామని. అతను చెప్పాడు – అమ్మగారు బయటకెళ్ళారు. అయ్యగారు ఫోన్లో మాట్లాడరని. నీ ఫ్రెండ్‌నని చెబితే ఎప్పుడైనా ఇంటికెళ్ళిపొండి. ప్రాబ్లమ్ వుండదన్నాడు. ఇంతకీ నీకు చెప్పనే లేదా?"

"లేదు. వాడంతేలే! విసిగిస్తాడు కానీ మనిషి మంచివాడే!"

ఇంతలోకే "మట్టి కాళ్ళు! మట్టి కాళ్ళు చెప్పలొదిలి రండి" అని అరుస్తున్నా "నా ఇల్లు నా ఇష్టం" అంటూ ఈయన తిన్నగా లోపలికొచ్చేశారు చెరో కిలో మట్టి మోస్తున్న చెప్పలతో సహా.

"వద్దంటే చెప్ప ఇప్పుడే బయటికెళ్ళిపోతా. అయినా నువ్వేగా పిలిచావు!" వచ్చిన వాళ్ళెలాగూ





## నమ్రతా శిరోద్కర్ అలక

నిన్నా మొన్నటి వరకూ కుర్రాడు పనికొస్తాడు కదా అని అర్షద్ వర్సీతో కలిసి రోడ్ల వెంట తిరిగిన నమ్రతా శిరోద్కర్ సడెన్‌గా ప్లేటు మార్చింది. బహుశా క్రొత్త కుర్రాడు తగిలాడా ఏమో ఇకముందు అర్షద్ వర్సీతో కలిసి ఏ సినిమా చేయనని ఒట్టు పెట్టుకుందట. లేకపోతే అర్షద్ మరీ మొరటుగా ప్రవర్తించాడేమో!

వచ్చారు. మళ్ళీ వెళ్ళి పిలిస్తే ఇంకో రెండు బళ్ళ మట్టి తెస్తారు!".

"హరీ ఈయన మావారు. మంచి సైంటిస్టు. పందొమ్మిది వందల ముప్పై టైపు ఫుర్త గారు. నిరంతరం ఉజ్వల భవిష్యత్తు గురించి సంతోషపడిపోయే చిన్న కారు పారిశ్రామిక నేత".

"ఆ! చాల్చాలు. ఇతనేనా ముందు నీ ఇంగ్లీష్ నోట్సులిస్తే ట్రిగనామెట్రీ చెబ్తానని ఒప్పుకుని ఆనక టైము లేదన్నాడని నువ్వు చెప్పింది!"

"అబ్బబ్బ! ఈయనకి జ్ఞాపక శక్తి కాస్త తగ్గించి, ఆ జాగాలో లోకజ్ఞానం పెట్టి వుంటే, భగవంతుడు నాకు ఎంతో ఉపకారం చేసి వుండేవాడు".

"ఆ! అతనే ఇతను!" ఇంక ఇప్పుడు సర్దడానికి ప్రయత్నం చేస్తే ఇంకా అభాసవుతుంది. అయినా అన్ని సంగతులూ ఈయన చెవిలో వూదమని నాకెవరు చెప్పారు?

హరి నవ్వుతూ 'స్మరతే వర్ధతి విద్యా' అని వినలేదా డాక్టరు గారూ! నేను హరి నారాయణ ఎప్పట్నించో మిమ్మల్ని కలుద్దామనుకోవడమే. ఈ వేళకి వీలుపడింది" అని తన కార్డు తీసి ఇచ్చాడు.

"కూచోండి సార్! నేను కార్డులవీ వేయించుకోలేదు. జగమెరగని బ్రాహ్మణ్ణే కదా! మీరు మాట్లాడుకుంటూ వుండండి. లాన్లో ఒక్క పని కొద్దిగా మిగిలిపోయింది. అది పూర్తి చేసి వస్తా!"

అంటూ బయటికెళ్ళిపోయారు కార్డు నాచేతిలో పెట్టి.

ఇతలోనే కాఫీతో ప్రత్యక్షమయ్యారు మా అత్త గారు. ఆవిడకి ఎన్నోసార్లు చెప్పాను. ఎవరైనా వచ్చినప్పుడు మీరు కాఫీ అలా తేకండి. నా గురించి వాళ్ళు ఏమనుకుంటారని! అయినా ఆవిడ చెయ్యదల్చుకున్నది చేసే తీర్తారు.. వచ్చినవాళ్ళు కాఫీ అయినా తాగకుండా వెళ్ళి పోతారేమోనని ఆవిడ ఆరాటం. నేను కాఫీ ఇస్తా ఇస్తానంటా గాని కబుర్లొదిలిపెట్టి లేవను. నా పాలసీ ఏమిటంటే వచ్చినవాళ్ళు మనల్ని కలవాలని వస్తారు. కానీ వెధవ కాఫీ కోసం వస్తారా ఏమిటి? ఇంతకీ అసలు రహస్యం ఏమిటంటే నేను ఎక్కువ సార్లు కాఫీ తాగను. కాబట్టి ఇంకొకళ్ళకివ్వను ఒక పట్టాన! ఇంక వచ్చినవాళ్ళు గంటకయినా కదలకపోతే అప్పుడు అంటున్న మాట నిలబెట్టుకుంటా! అయినా కాఫీ ఇస్తే నాయినమిచ్చేసినట్టేగా!

కుశల ప్రశ్నలవుతూనే వున్నాయి. నేను నా మనసులోనే వెంకటేశ్వర స్వామికి కోటి దణ్ణాలు పెట్టుకుంటున్నా. పాతికేళ్ళ క్రితం మేం మా యూనిట్ పెట్టినప్పటి నుంచి నాకు స్వశక్తి మీద పూర్తిగా నమ్మకం పోయింది. అన్నీ భగవంతుడి మీద భారం వేసి బతకడంలో ట్రైనింగయిపోయా. నష్టాళ్ళు కాని బాకీలన్నీ నీవే అనుకో స్వామీ అనుకుంటూ మొక్కులు తీరుస్తా. అంతే కాదు. నాకు ఏ వారం నాడు ప్రాబ్లెం వస్తే ఆ వారం దేవుడికి అప్పజెప్పేస్తా ఆ విషయంలో నన్ను గట్టెక్కించమని. నిన్న శనివారం కదా! మా వారు నిన్న చేసిన గోల ఏడు కొండల వాడికి విన్నవించుకున్నా!

మేం యూనిట్ పెట్టుకున్న కొత్తల్లో మా పిల్లలు బాగా చిన్న వాళ్ళు. అది కాలక్రమంలో పెరిగి పెద్దదవుతుందనీ, పిల్లలని ఇంకో చోటికి ఉద్యోగాలకి ఏం అక్కరలేదని అనుకుని వూరుకోకుండా, పైకి అన్నమాట నిజమే. అదే వీడి మనసులో నాటుకుపోయింది. ఉద్యోగమెందుకు? నా ఫ్యాక్టరీ నేను పెట్టుకుంటానంటాడు. 'పోనీ మన దాంట్లోనే పని చేయరా కొన్నాళ్ళు' అంటే నాకు నీ దగ్గర నేర్చుకునేందుకేం లేదంటాడు.! అందరిలోకీ ఆఖరివాడని వీడి మీద మాకు తగని మమకారం. మా ఇంట్లో ఈయనకి భయపడనిది వీడొక్కడే. ఇరవై మూడేళ్ళొచ్చినా ఇంకా నాకళ్ళకి వీడు వెన్న గోపాలుడి లాగానో, వటపత్రశాయి లాగానో కన్పిస్తాడు. అందుకే కాస్త గారాబం పాలెక్కువయింది. కానీ వీడికి సరిగ్గా ఒక్క అబద్ధం చెప్పడం కాదు. అవసరానికి పనికొస్తారు కదా! అని స్నేహం చేయడం రాదు. పరిచయస్తులని, ప్రాణ స్నేహితులయినట్టుగా కావిలించేసుకుని సహాయాలడగటం రాదు. తగని బిడియం, స్వాభిమానం మరెన్నో ఆశయాలు కలబోసిన ఆణిముత్యం లాంటి వీడిని ఈ బురదలోకి లాగడానికి ప్రాణం ఒప్పకే మొన్న కాంపస్ ఇంటర్వ్యూలో వచ్చిన ఉద్యోగంలో చేరి కొంత అనుభవం సంపాయించరా– అంటే ఆ ఉద్యోగపు అనుభవం ఇండస్ట్రీకేం పనికొస్తుందంటాడు!

అసలు మొదట్లో వీడికింత పట్టుదల లేదు. మొన్న సెలవలికి ఇంటికొచ్చినపుడు ఫ్రెండ్సు, ఫ్రెండ్సంటూ తెగ తిరుగుతూ వుండేవాడు. పొద్దున్న ఇల్లు వదిలి విడిచిపెడితే మధ్యాహ్నమే వస్తాడో, లేకపోతే రాత్రికే వస్తాడో, వస్తే ఎంత మంది నటాలంతో వస్తాడో తెలియక అయోమయంలో వుండేవాళ్ళం. పదిన్నరకి నిద్ర లేవటం ఏమిట్రా అంటే పొద్దున్న నిద్దర లేచిన వాళ్ళే గొప్పవాళ్ళవుతారని ఏ బుక్సులోనూ లేదని వాదించేవాడు. బొత్తిగా పని లేకుండా తిరుగుతున్నాడు కదా అని క్రితం నెలలో ఇండియన్ ఇండస్ట్రీ వాళ్ళు "పెద్ద పరిశ్రమలు – అనుబంధ, చిన్న మరియు నలుసు పరిశ్రమలు– నాటి సయోధ్య" పేరుతో పెద్ద హోటల్లో మూడు నాళ్ళ తిరునాళ్ళ పెడితే, డబ్బైలాగూ కట్టాం. వీడిని పంపితే కొంతయినా నేర్చుకుండాడని నాకు నెళ్ళటం వీలుగాక వీడిని పంపా! అప్పట్నుంచి మొదలయింది మా ఇంట్లో

## క్రొత్తవాళ్ల మీద గోవిందా కళ్లు

క్రొత్తగా ఇండస్ట్రీకొచ్చిన ఓ మాదిరి అందగత్తె అయిన ఏ హీరోయిన్నూ వదలకుండా లాగించేస్తున్నాడు గోవిందా. మొదట్లో నీలమ్‌తో మొదలు పెట్టి, కరిష్మాకపూర్, శిల్పాశెట్టి, రవీనాటాండన్‌లు అయిపోగా ఇప్పుడు తాజాగా రాణీముఖర్జీ మీద పడింది గోవిందా కన్ను. అంతే త్వరలో మొదలు కాబోతున్న తన సినిమాలన్నింటికీ రాణీనే రికమెండ్ చేసి పారేశాడు గోవిందా.



బాగోతం. "అమ్మా! మార్కెటింగ్ ప్రాబ్లం లేని ప్రాజెక్టుంటే చేద్దామన్నావా లేదా? మరి స్వయానా హిందుస్థాన్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ తోనే నే మాట్లాడా గదా! మనం తేలిగ్గా చెయ్యగల ప్రోడక్ట్స్ రెడీగా వున్నప్పుడు ఏమిటి నీ అభ్యంతరం?" అని నన్ను వేధించటం మొదలుపెట్టాడు. పైపెచ్చు వాడి ఫ్రెండు నాన్నగారు బ్యాంకాఫీసరు గారితో అన్ని వివరాలు మాట్లాడి వచ్చాడు. ఐదు లక్షల మార్జిను కట్టి, ఇల్లు కొలేటరల్‌గా పెడితే లోను శాంక్షనవుతుందన్నారుట. అప్పట్నించీ నన్నొదిలేసి వాళ్ళ మామ్మ ప్రాణం తీయడం మొదలుపెట్టాడు. ఆవిడేమో మంచి వ్యవహర్త. మీ అమ్మ ఒప్పుకుంటే నీకన్నా నాకెక్కువెవరురా! అని వాడి ముందు తన పెద్దరికం నిలబెట్టేసుకున్నారు. మా కొంపలో ఏదొచ్చినా నా నెత్తి మీదికే.

అసలు విషయం మా ఆయన దాకా తీసికెళ్ళనే లేదు. 'ఉద్యోగాల కోసం ఎగబడవద్దు. ఇండస్ట్రీలు పెట్టండి!' అన ప్రభుత్వం వాళ్ళు సలహాలిస్తే ఇవ్వచ్చు గాక! వాళ్ళ సొమ్మేం పోయింది? పట్టుమని పాతికేళ్ళయినా లేని ఈ పిల్లలు లక్షల్లో లావాదేవీలు ఎలా చేస్తారు? ఇవేమయినా ఉద్యోగాలా? ఎన్ని తప్పులు చేసినా కాల ప్రవాహంలో ప్రమోషన్ల నిచ్చెనెక్కి సీనియర్లయి పోవడానికి! ఆయువు పట్టులో ఒక్క పొరపాటు జరిగితే చాలదూ! జీవితమంతా అనుభవించడానికి? మొదటి రెండేళ్ళలో టేకాఫ్ చేయలేని ఎన్ని చిన్న ఇండస్ట్రీలకి మళ్ళీ బతికేందుకు అవకాశం దొరికింది? ఆ విషయం ఎంత గట్టిగా చెప్పినా, పరాయివాళ్ళ ఖర్చు మీద కొంత లోకానుభవం సంపాయించూ అంటే వినడు. గట్టిగా చెబితే గోల చేస్తాడు. మా అత్త గారి బాల్ నా కోర్టులో పడ్డాక ఏం చేయాలో దిక్కు తోచక ఆ ఏడు కొండల వాడి శరణుజొచ్చా. ఈ వేళ హరినారాయణుడిగా ఇతను ప్రత్యక్షమయ్యాడు. మరో ప్రయత్నం చేసి చూస్తా. వీడిని లేపి తీసుకొస్తా!

"ఓ దొరా! లేవాయినా! ఈ వేళ ఆదివారం. ఇది మధ్యాహ్నం. ఇప్పుడు మూడయింది. ఇంకా పడుకున్నావంటే మళ్ళీ రాత్రి నిద్ర పట్టదు. రాజమండ్రిలో నా చిన్నప్పటి ఫ్రెండ్ హరి ఎప్పుడూ మా క్లాస్‌లో ఫస్టన వచ్చేవాడని చెప్తూ వుంటానే! ఆయన వచ్చారు. కాస్త నువ్వు ముఖం కడుక్కొని బయటికా రా! నిన్ను పరిచయం చేస్తా".

"ఎప్పుడూ ఫస్ట్ వచ్చే ఆయన నీకు ఫ్రెండెలాగయ్యారే? సరే వస్తా కానీ నాకు ఆయనకి ఏమిటి కామన్‌నెస్? నేను నీ కొడుకునవటం తప్ప!"

"పోనీ అంతే అనుకో! నువ్వేదో యాన్సిలరీ ఇండస్ట్రీ పెట్టి నన్నుద్ధరిస్తానంటున్నావుగా! ఆయన తాణాలో మేయర్ అండ్ బెక్కర్ ట్రాన్స్‌ఫార్మర్ కంపెనీకి నాలుగేళ్ళ నించి ఇంజనీరింగు కాంపొనెంట్స్ సప్లయి చేస్తున్నారు. మొన్న మీ మీటింగ్‌లో చెప్పిన అనుబంధ పరిశ్రమ లాగానే. ఇదివరకు జెంషెడ్‌పూర్లో జి.ఎం. ప్లానింగ్‌గా వుండేవారు. నిరుడు బాంబే కాన్ఫరెన్స్‌కి వెళ్ళా చూడు! అక్కడ కలిసినప్పుడు చెప్పారు, వాళ్ళ అల్లుడితో కలిసి యూనిట్ పెట్టానని. హైదరాబాద్ వచ్చినప్పుడు మనింటికి రమ్మంటే ఈవేళ వచ్చారు. ఆయనతో మాట్టాడితే నీకేమయినా ఉపయోగిస్తుందనేమోనని నిన్ను నిద్దర లేపా! ఇక మరి నీ ఇష్టం".

"ఇదుగో! ముందే చెప్తున్నా! ఆయన అతన పని మీదే అనుకోకుండా వచ్చారని నువ్వెన్ని చెప్పినా నమ్మేది లేదు. ఈ సంగతి నాకు బాగా తెలుసు. నువ్వెన్ని కుట్రలు పన్నినా, ఎంతమందిని మనింట్లో ప్లాంట్ చేసినా, నే మాత్రం ఆ దిక్కుమాలిన ఢిల్లీ చలిలో చచ్చినా వుద్యోగం చెయ్యను".

"ఆ సంగతి తర్వాత! ముందు నువ్వు బయటికిరా!"

"హరీ! వీడు మా ఆఖరి వాడు. మొన్ననే కోయంబత్తూరులో బి.టెక్ ఎలక్ట్రానిక్స్ పాసయ్యాడు. పవన్. పేరుకి తగ్గట్టే తిరుగుతుంటాడు. ఈ వేళప్పుడు ఇంట్లో వున్నాడంటే నీ అదృష్టం. ఢిల్లీలో వుద్యోగం వచ్చింది. ఈ నెలాఖరుకి జాయినవ్వాలి".

"నమస్కారమండీ. మా అమ్మ చెప్పినవన్నీ జరగాలని లేదు. నేను బి.టెక్. పాసయిన మాట మాత్రం నిజం. ఇంకా ఏం చెయ్యాలో నిర్ణయించుకోలేదు. మీరు చిన్నప్పుడు బాగా చదివేవారని అమ్మ ఎప్పుడూ తల్చుకుంటూ వుంటుంది".

హరి చాలా మొహమాటపడిపోయేడు.

"మాకు అప్పట్లో ఇంకేమయినా చెయ్యచ్చని, చేస్తారని కూడా తెలియదోయి! 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ' అనేదే లేదుగా! పెద్దవాళ్ళు చదువుకోమంటే చదువుకోవటమే. మా పిల్లలు పెద్దవాళ్ళయ్యేవరకు ఎందుకు! ఏమిటి? అని అడగచ్చునని కూడా తెలియదు",

నెమ్మదిగా వాళ్ళిద్దరూ మాటల్లో పడ్డారు. మా వాడు అన్నీ ఆసక్తిగా అడిగి తెలుసుకుంటున్నాడు. వెదుకబోయిన తీగ కాలికి తగిలినట్టు ఈ హరి రాక వల్లనయినా మావాడి మనసు మారితే బాగుణ్ణు! నేనెంత అనుభవంతో చెప్పినా అమ్మల మాటల్ని ఏ పిల్లలు సీరియస్‌గా తీసుకుంటారు గనక! నేనింకా అక్కడే వుంటే మావాడన్నీ అడగడేమోనని లాన్లోకి వెళ్ళా మా ఆయన్నోసారి కదిపి చూద్దామని!

"ఏమిటి మీ ఉద్దేశం! రాకరాక ఇంటికి పెద్దమనిషి వస్తే ఇలాగేనా చెయ్యడం! పేద్ద ప్రపంచంలో గడ్డి పీకడానికి మించిన పనేమీ లేదన్నట్టు మీరు ఇవతలకి వచ్చేస్తే మన గురించి అతనేమనుకుంటాడు? నా పరువేం కావాలి?

వంచిన తల పైకెత్తకుండా-

"నీ పరువుకొచ్చిన ప్రమాదమేం లేదు. నేనింకా పెద్ద మనిషిని కాబట్టి చెప్పా పెట్టకుండా ఆదివారం మధ్యాహ్నం రెండున్నరకి వచ్చినా విష్ చేసి వచ్చి నా



గొడవల్లేవంటున్న పూజాభట్

రోజులు బాగుండి అవసరాలు తీరుతున్నంత కాలం మగాళ్ల వెంటపడి తిరగడం, వాళ్లు మొహం మొత్తగానే వాళ్లతో గొడవపడి మరొకళ్లను చూసుకోవడం ఇటీవల హీరోయిన్లకి బాగా అలవాటయిపోయిందంటోంది పూజాభట్. నన్ను చూడండి ఎంతమందిని మార్చినా ఎప్పుడూ ఎవరితో గొడవలు మాత్రం పడలేదంటోంది పూజా.

పని నేను చేసుకుంటున్నా! నీ ఫ్రెండేగా మాట్లాడుతూ వుండు. పాపం నా ఫ్రెండ్స్ సాయంత్రాల వేళ వచ్చినా నువ్వు వాళ్ళకేసి ఎలా చూస్తావో నాకు తెలియదనుకున్నావా?"

"ప్రతి మూడు రోజులకి సాయంత్రం దిగబడి పదకొండు కొట్టినా కదలని మీ మిత్ర బృందానికీ, ముప్ఫయ్ ఏళ్ళకి ఒక్కసారి మనల్ని కలిసిపోదామని వచ్చిన ఇతనికీ పోలికేమిటి? అయినా నాకు మీతో వాదనెందుకు? ఇంతకీ వస్తారా? రారా?'

"వాదన నేను నీతో ఎప్పుడూ పెట్టుకోను. అతను వెళ్ళే ముందు కేకెయ్యి. చేతిలో పనయితే వస్తే వస్తా".

ఇంక ఈయనతో లాభం లేదని మళ్ళీ లోపలికి వచ్చి వాళ్ళతో కబుర్లు కలిపా.

"అవును హరీ! ఇంతకీ మీ యూనిట్టెలా వుంది?"

"ఫరవాలేదు. అదే మీ వాడితో చెప్తున్నా!"

"అదేమిటి? మీది హాయిగా వడ్డించిన విస్తరి. మాకు మల్లే వారా వీరా అని అందర్నీ అన్వయించనక్కరలేదుగా!"

"వడ్డించిన విస్తరే అనుకో! కాకపోతే జైలు భోజనంలా వుంది. మేం నెలకి ఎన్ని కాంపొనెంట్సు సప్లై చేయాలో ఎప్పుడు చెయ్యాలో మాకు తెలియదు. వాళ్ళకీ తెలియదు. కానీ ఎంతకి చేయాలో

మాత్రం వూరికే ముందరే నిర్ణయమైపోతుంది. ఈ వేళ ఫోన్లో ఆర్డరిస్తే ఎల్లుండికల్లా డెలివరీ ఇచ్చేయాలి. మళ్ళీ పది రోజులు మేమూ, మా వర్కర్లూ భజన కార్యక్రమమే! వాళ్ళొక్క రోజు స్టాకు కూడా ముందు పెట్టుకోరు. అదేమిటంటే చేతనయిన వాళ్ళున్నారు, మీ వల్ల కాకపోతే తప్ప కోండంటారు. సరే. అంటేనే సర్వీసులు. చెయ్యి తిరిగిన పనివాళ్ళని తీసెయ్యలేకా, వుంచుకుని వూరికే జీతాలిచ్చుకోలేకా మా తల ప్రాణం తోకకి వస్తోంది! మనకే ప్లానింగు అక్కరలేదని వాళ్ళ అభిప్రాయం. మీ కష్ట నష్టాల్తో మాకేం పని అన్నట్టుంటారు!"

"అయినా ఆర్డర్ల విషయంలో కొంత మినిమమ్ గ్యారంటీ వుంటుందిగా! మీలాగా బజార్లో తిరగనక్కర లేదు".

"మంచి మాటే! మార్కెట్ ప్రభావం ఇండైరెక్ట్‌గా భరించేది మేమేగా! మా కంపెనీకి 75 శాతం అన్సిల్లరీల ద్వారానే. వాళ్ళ బాధ్యత ఫినిషింగు, బ్రాండ్ నేమ్. రెండు మూడేళ్ళ నించీ లిబరలైజేషన్ ప్రభావం ఆ కంపెనీ మీద బాగా పడింది. నెలకి అధమ పక్షం ఏడెనిమిది లక్షల వర్కు చేస్తేనే గాని మాకు బ్యాంకు వడ్డీ అయినా రాదు. ఇప్పుడు నెలకి 3–4 కూడా అవట్లేదు. అదీగాక అగ్రిమెంటులో 60 రోజుల్లో పేమెంటని వున్నా ఈ మధ్య నాలుగయిదు నెలలు పడుతోంది. అది కూడా దఫదఫాలుగా ఇచ్చేటప్పటికి ఏ పంటి కిందకీ రావట్లేదు. అందుకే బయట పనులేమైనా చేద్దామని మొన్న కుషాయిగూడాలో ఏదో జాబ్ వర్క్‌కి టెండరు పడితే అప్లై చేశా. ఆ పని మీదే ఈ వూరొచ్చాను. నీకెవరయినా తెలిసిన వాళ్ళుంటే చూడరాదూ!"

"అలాగే! నాకా లైన్లో అంతగా ఎవరూ తెలియదు. అయినా ప్రయత్నిద్దాం. నువ్వెళ్ళేటప్పుడు ఆ వివరాలిచ్చి వెళ్ళు.".

ఇంతలోకే ఈయన లాన్లో పని పూర్తి చేసి చెప్పులు బయటే వదిలి వచ్చి కూర్చున్నారు.

"ఏవిటి? సంకుర్మయుడు దేనిమీద పడుతున్నాడు?"

"మాకు వేరే టాపిక్సేముంటాయి! తను రోలు! నేను మద్దెల!"

"మరేం సలహా ఇస్తున్నావు? ఏకంగా పెద్ద ఇండస్ట్రీ పెట్టేయమనా ప్రజాధనంతో! యాన్సిలరీలు చల్లగా వుండాలే గాని పెద్ద వర్కింగ్ కాపిటల్ అవసరం ఏడదనా?"

"పెద్ద యూనిట్టే పెట్టుకుంటే పోయేదేమో. అప్పట్లో ధైర్యం చాలలేదు. మన బండి ఒక్క జీవిత కాలం లేటుగా నడుస్తోంది. ఇప్పుడు మంచి అనుభవం వచ్చింది గానీ అవకాశాలొచ్చేలా లేవు! మా వాళ్ళు యాన్సిలరీలని మూడు వందల నించి అరవైకి తగ్గిస్తారట. ఇంత మందితో



## ప్రేమలో పడ్డ జ్యోతిక

నగ్మా చెల్లెలు జ్యోతిక రాంధ్వా కొడుకుతో ప్రేమలో పడ్డట్లే. ఇతను ధారాసింగ్ తమ్ముడి కొడుకు. అంటే ముంతాజ్ చెల్లెలు భర్త. కాస్త తికమకగా వుంది కదూ! అచ్చం అలాగే అంది ఈ ప్రేమ వ్యవహారం. అడిగితే పెదవి విప్పి చెప్పటం లేదు కానీ జ్యోతిక ఈ అబ్బాయిని ఒక్క నిముషం కూడా వదలి ఉండడం లేదని భోగట్టా!

వేగలేక పోతున్నారట. మాలో ఒకళ్ళతో ఒకళ్ళని కలవమంటున్నారు. తప్పేటట్టు లేదు. అసలే ఇది మెర్జర్ల దశాబ్దం కదా! యూనిట్ మూసెయ్యకుండా వుండడానికి కొత్త అప్పులు చేసేకన్నా ఇంకొకళ్ళతో కలవటమే మంచిదనిపిస్తోంది".

"సరిపోయింది. ఇంకా ఏదైనా పెద్ద వాళ్ళకి యాన్సిలరీ అయినా కాకపోతివని అస్తమానం బాధపడేవాడ్ని. అనుబంధాల్ని నమ్ముకుంటే ఇక్కడ కూడా ఇంతేనన్నమాట. హరీ! ఈ పూటకి వుండిపోరాదూ! భోజనం చేసి వెడుదువు గాని!"

"లేదులే! ఈసారి వచ్చినప్పుడు ముందుగా చెప్పి వస్తా. ఒక ఫ్రెండుని కలవాలి మారేడ్‌పల్లిలో. ఇవిగో మా టెండరు వివరాలు. వీలుంటే చూడు! నెలాఖరు లోగా తేల్తుందన్నారు. నేనే ఫోన్ చేస్తా. వుంటానయ్యా! వస్తానండీ! మళ్ళీ కలుద్దాం".

"అమ్మా! అంకుల్‌ని డ్రాప్ చేసి వస్తానని మావాడు స్కూటర్ తీశాడు. రాత్రి పదిన్నర వరకు ఎదురు చూసి వాడి కారియర్ బల్ల మీద పెట్టేసి పడుం వాల్చా. మాగన్ను పడిందో లేదో నా మీద చిన్న కాయితం వుండ! చిన్నప్పుడెవరూ నా జోలికి వచ్చేవాళ్ళు కాదు గానీ మా వాడు పెద్దయ్యాక వాళ్ళ నాన్నకి మెలకువ రాకుండా నన్ను పిలవడానికి మా వాడు సొంత తెలివి ఉపయోగించి కనిపెట్టిన వినూత్న విధానం వల్ల అప్పుడప్పుడు నా మీద కాయితం వుండలు పడుతూ వుంటాయి.

"ఏరా నన్ను అర్ధ రాత్రి నిద్ర లేపకపోతే నీకు తోచదా?"

"కాదే! చూడు ఏం తెచ్చానో?" చేతిలో రెండు బటర్ స్కాచ్ ఐస్ క్రీంలు.

"ఏమిటి విశేషం? మీ బ్యాంకాయన బొమ్మ సంతకానికేమన్నా ఆల్టర్నేటివ్ చెప్పాడా?"

"అబ్బ నేనక్కడికి వెళ్ళనేలేదు! అంకుల్‌తో మాట్లాడుతుంటే టైమే తెలియలా. వీళ్ళకి మార్చి లోపల 'ఐ.ఎస్.ఓ.-9000' తెచ్చుకోవాలన్నార్ట. రెండున్నర లక్షల మార్జిన్ కడితే గానీ బ్యాంకు వాళ్ళు ఇవ్వమన్నారట. అందుకని మారేడ్‌పల్లిలో వాళ్ళ బంధువొకాయన రిటైర్డ్ ఆఫీసరు గార్ని అప్పడగడానికి వచ్చార్ట".

"అవును మరి. ఇంటర్నేషనల్ మార్కెట్లో నిలబడాలంటే క్వాలిటీ పెంచుకోవాలి కదా! క్వాలిటీ వూరికే ఎలా వస్తుంది? ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంతో టెస్టింగ్ ఎక్విప్‌మెంట్ కొనుక్కోవాలి వీళ్ళ ప్రిన్సిపల్స్ సాయం చేయకుండా వుంటారా?"

"ఏం చెయ్యరుట! అసలు వీళ్ళ వైపు నించి సప్లయర్సుగా రిజిస్టరేమో గానీ ఇంత మినిమమ్ గ్యారంటీ ఆర్డర్లని గానీ, ఇన్నేళ్ళ పాటు వుంటాయని గానీ ఏముండదుట. మన బ్యాంకు లోన్లప్పుడు లాగానే వాళ్ళ ఫార్మేట్స్ మీద దడదడా సంతకాలు పెట్టడమేటో అనవసరంగా మంచి ఉద్యోగం వదులుకుని వచ్చి ఈ త్రిశంకు స్వర్గంలో పడ్డానని అంకుల్ చాలా బాధ పడ్డారు".

"అవును పాపం. అభిమన్యుడిలా లోపలికెళ్ళడమే కాని బయట పడ్డం ఎవరివల్లా కావటం లేదు. పని ఎక్కువ లేకపోయినా మంచి మార్జినున్నా నెట్టుకురావచ్చు".

"అదీ లేదుట. రా మెటీరియల్సు, ఓవర్ హెడ్సు, లేబరూ...అన్నీ వాళ్ళే లెక్కలేసి కొద్దిగా మార్జినిచ్చిరేటు నిర్ణయిస్తారట. మూడు సంవత్సరాల క్రితం 1000 రూపాయలకిచ్చిన ఐటం ఇప్పుడు 700కి ఇవ్వాల్సి వస్తోందట. ప్రతి ఆరు నెలలకి ధర తగ్గించమని బేరాలు. వింటుంటే నాకు మతి పోయిందనుకో!"

"పోన్లే! మన పనే నయం. ఇంత అరళ్ళు లేవు. ఐస్ క్రీం బాగుందిరా. పడుకో ఇక. నే పొద్దున్నే గుడికి వెళ్ళాలి",

మర్నాడు వంటింట్లో కాఫీ కలుపుతుంటే మావాడు ఎవర్తోనో ఫోన్లో మాట్లాడుతున్నాడు. "సారీరా! నాకు కుదరదు. మా అమ్మ అర్జెంటుగా ఢిల్లీలో ఏదో పనుంది చూసి రమ్మని బతిమాల్తోంది! పది రోజులు పట్టొచ్చు".

'హమ్మయ్య' అనుకుని నా ఇష్ట దైవానికి నమస్కారాలు పెట్టుకున్నా!!